## క్లుప్తంగా

### మురుగునీటి కాలువల్లో పూడికలు తీయండి



మురికినీటి కాలువలను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని మురుగునీటి కాలువలో ఉన్న పూడికలు తీసి ప్రజల ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని సీపీఐ జమ్మలమడుగు నియోజకవర్గ సమితి కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన పట్టణంలోని మురుగు కాలువలను పరిశీలించి మాట్లాడారు. వర్షా కాలం నేపథ్యంలో మురుగు నీటి కాలువల్లోని పూడికలు తీయకపోతే నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది ప్రజలు వ్యాధుల బారీన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి శరత్ తదిత రలు పాల్గొన్నారు.

### నిరుపయోగంగా గ్రామ సంత షెడ్లు



కొండాపురం : స్థానిక గ్రామ సచివాలయంకు వెళ్లే దారి సమీపంలో నిర్మించిన కూరగాయల గ్రామ సంత షెడ్లు వినియోగించక పోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. సంత అవసరాల కోసం గతంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద వీటిని నిర్మించారు. ఈ షెడ్లు ప్రస్తుతం నిరుపయోగం గా ఉండటంతో మందు బాబులకు అడ్డాగా మారాయి. కూరగాయల వ్యాపారస్తులు బండ్ల మీద కూరగాయలను అమ్ముతున్నారు. వర్షాకా లంలో బండ్లమీద కూరగాయలు అమ్మేవారు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతు న్నారు. ఈ షెడ్లను వ్యాపార దుకాణాలకు అనుకూలంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### హత్యలు, అత్యాచారాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

పోరుమామిళ్ల: కూటమి ప్రభుత్వం హత్యలు, అత్యాచారాలు, దాడులపై శ్వేతపత్రం విడు దల చేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేతపత్రాల్లో విషయమేమీ ఉండటంలేదని ఎద్దేవాచేశారు. టీడీపీ ప్రభు త్వం పెడుతున్న శ్వేతపత్రాలతో.. తమ హ యాంలో ఇచ్చిన హామీలను నెరవేర్చబోమని చేయబోమని చెప్పినట్లు అనిపిస్తోందని విమ ర్శించారు. సవాళ్లకు భయపడే.. మిత్రపక్షాల కోసమే చంద్రబాబు పరుగులు తీస్తుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నెలరోజుల్లోనే రావ ణకాష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు ఎన్నికల హామీ లను తప్పకుండా అమలు చేయాలని లేకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

### శిక్షణ అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలి

కడప ఎడ్యుకేషన్ : టీచ్ టూల్ శిక్షణలో నేర్చు కున్న అంశాలను హెచ్ఎంలతోపాటు ఉపా ధ్యాయులు తమ పాఠశాలలో అమలు పరిచి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని టీచ్ టూల్ జిల్లా కోఆర్డినేటర్ చల్లా విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. కడపలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్‌లో తొమ్మిది రోజుల నుండి నిర్వహిస్తున్న టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో కోఆర్డి నేటర్ చల్లా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూ ల్ అసిస్టెంట్, ఎస్జీటీలు, సీఆర్‌పీలు బోధనా నై పుణ్యాలను పెంపొందించుకొనేందుకు ఈ శిక్ష ణ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఈ శిక్ష ణలో బోధనా అభ్యసన ప్రక్రియకు టెక్నాలజీ విధానాన్ని అనుసంధానాన్ని చేశామన్నారు. రిసోర్స్ పర్సన్లు శిక్షణలో ఆసక్తికరమైన బోధ నా అభ్యసన ప్రక్రియ విధానాలను వివరిం చడం జరి గిందన్నారు.

### వైవీయూలో పలు విభాగాల తనిఖీ

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం లోని పలు విభాగాలను వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. పలు విభాగాలకు వెళ్లి రికార్డులను పరి శీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విశ్వవిద్యాలయ అతిథి గృ హాల వార్డెన్‌లతో సమావేశమయ్యారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. నూతన విద్యార్థు లను దృష్ట్యా వారి సౌకర్యాలపై చర్చించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ విభాగాన్ని చేశారు. గెస్ట్ హౌస్‌లో నిల్వ ఉన్న పాత వస్తువు లలో చిన్నచిన్న మార్పులతో ఉపయోగపడే వాటిని ఉంచి మిగతా వాటిని తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# ఊరిస్తున్న మేఘాలు.. కరుణించని వరుణుడు

- ఎండిపోతున్న పంటలు
- ఆందోళనలో రైతన్నలు



నీరు లేక అడుగంటిపోతున్న చెరువు



వర్షాలు పడకపోవడంతో ఎండిపోతున్న వేరుశనగ పంట

పులివెందుల రూరల్ : కొన్ని రోజులుగా ఆకాశంలో మేఘాలు ఊరిస్తున్నప్పటికీ వరుణుడు కరుణించక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతు న్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పూర్తి అవుతున్నప్పటికీ వానజాడ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. చెరువులు, వంకలు, వాగుల్లో కూడా నీరు లేకపోవడంతో పంటలకు నీటితడులు అందించలేని పరిస్థితి నెలకొంది. నెలరోజుల క్రితం కురిసిన కొద్దిపాటి వర్షాలకు రైతులు భూముల్లో వేరుశెనగతో పాటు పలు రకాల పంటలను సాగుచేశారు. అయితే కొద్దిరోజులుగా వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండిపో తున్నాయని రైతులు దిగాలు చెందుతున్నారు. ప్రతీరోజు సాయంత్రం ఆకాశంలో మబ్బులు ఏర్ప డటం వర్షం కురుస్తుందని రైతులు ఆశపడటం, వరుణుడు మొహం చాటియ్యడం పరిపాటిగా మారింది. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు వేల ఎకరాల్లో వేరుశ నగ పంట సాగు చేశారు. వర్షం, చెరువు, కాలువల నీటిపై ఆధారపడి చాలామంది రైతులు పంటలు పండిస్తున్నారు. మరో మూడు, నాలుగు రోజుల్లో వర్షాలు పడకపోతే ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలపై ఆశలు వదులుకోకతప్పదని పలువురు రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

#### వర్షాలు పడకపోతే రైతుల పరిస్థితి అధోగతే



వర్షాల సీజన్ అయిపోయినప్పటికీ ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలను కా పాడుకోవాలంటే వరుణ దేవుడు కరుణించాలి లేకపోతే రైతుల పరిస్థితి అధోగతిగా మారుతుంది. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయి. రెండు, మూడు రోజుల్లో వర్షాలు పడితే కానీ రైతులు కోలుకోలేని పరిస్థితి.

– నాగేంద్ర, మల్లికార్జునపురం, పులివెందుల.

#### సకాలంలో వర్షాలు పడాలి



రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలను కాపాడుకోవాలంటే సకాలంలో వర్షాలు పడాలి. లేకపోతే వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసి సాగు చేసిన పం టలు ఎందుకు పనికిరాకుండా పోతాయి. ప్రతీ ఏడాది రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. అతివృష్టి, అనావృష్టి వల్ల ప్రతీ ఏడాది రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఈ ఏడాదైనా వరుణదేవుడు సకాలంలో వర్షాలు కురి పిస్తే పంటలు బాగా పండే అవకాశం ఉంది.

– వెంకటదాసు, పులివెందుల

### గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచే యడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు కళాశా లలో మౌకిక పరీక్షతో పాటు డెమో నిర్వహించి త్రిసభ్య కమిటీ ద్వారా నియామకాలు జరుగు తాయన్నారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జె క్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సబ్జెక్టులను బోధించేందుకు నెట్, సెట్, పీ హెచ్‌డీ, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధా న్యత ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు కళాశాల ఆఫీ సులో సంప్రదించాలన్నారు.

### శ్రమదానం

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ జాతీ య సేవా పథకం యూనిట్– 9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగ వాలంటీర్లు సేవా కార్యక్రమం నిర్వ హించారు. గురుకులం వాణిజ్య విభాగం నుంచి విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వరకు కంప చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించి, ప్రధాన రహదారి గుంతలను మట్టితో పూడ్చారు.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వేంపల్లె : పరిసరాల పరిశుభ్రతే మంచి ఆరోగ్యానికి కీలకమని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. శనివారం అలవలపాడులోని తాళ్లపల్లి పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రస్తుత సీజన్‌లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, తది తర వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో శుభ్రతతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూడాల న్నారు. తమ ఇంటితో పాటు పరిసరాల శుభ్రత ముఖ్యమని, ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలు తొల గిస్తుండాలన్నారు. అనంతరం తాళ్లపల్లి పీహెచ్‌సీ హెచ్ఈ షఫీఉన్నీసా డయేరియాపై అవగాహన కలి ్పించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, సిబ్బంది ఫయాజ్, ఆరోగ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బెట్ట స్థితినుంచి పంటలను కాపాడుకోవాలి



రైతులతో కలిసి పంటలను పరిశీలిస్తున్న ఏవో

ముద్దనూరు : ప్రస్తుత వర్షాభావం వల్ల బెట్టస్థితి నెలకొన్న పంటలు ఎండుదశకు చేరుకుంటు న్నాయని తాత్కాలికంగా వీటిని కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డి తెలి పారు. శనివారం ఆయన మండలంలోని రాజుల గురువాయిపల్లె పరిధిలో సాగుచేసిన ప్రొద్దుతిరు గుడు, ప్రత్తి, మినుము, సోయా చిక్కుడు పంట లను పరిశీలించి మాట్లాడారు. బెట్టస్థితి నుంచి కాపాడుకోవడానికి 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువును 1 లీటరు నీటికి 10 గ్రాములు లేదా 13.0.45 అనే ఎరువును 10 గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేస్తే కొద్దిజులు పంటను కాపాడుకో వచ్చునన్నారు. అలాగే రసం పీల్చే పురుగు ఉధృ తిని, తెల్లదో, పచ్చదోమ ఉధృతిని నివారించడానికి రైతులు సలహాలు పొందాలని సూచించారు.

## మొక్కజొన్న పంట పరిశీలన



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు

పెద్దముడియం : మండలంలోని పెద్దముడియం గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కత్తెర పురుగు నివారణకు నోవాల్యూరాన్ 1 ఎంఎల్ లేదా క్లోరా న్ట్రానిపోల్ 0.3 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే రైతులు కొర్ర, సజ్జలు, రాగులు లాంటి చిరుధాన్యాలు సాగు చేయాలని తెలిపారు. రైతులు తప్పని సరిగా నకిలీ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలని షాపుల నుంచి విత్తన బిల్లులు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారి అరుణ, రైతులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో 300 మొక్కలు నాటారు



మొక్కలతో కళాశాల సిబ్బంది

సింహాద్రిపురం : నిడివెల గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్ఎ స్ఎస్)కి ఇటీవల యోగివేమన విశ్వవిద్యాలయం నుంచి గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో సింహా ద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శని వారం 300 మొక్కలు కళాశాల సిబ్బంది నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాతాజీ, హెచ్ఓడీలు శివశంకర్, త్రినాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ జగన్‌మోహన్‌రెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### కౌలు రైతులను గుర్తించాలి

దువ్వూరు : మండలవ్యాప్తంగా కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు కార్డులను మంజూరు చేయా లని మండల వ్యవసాయాధికారి అమరనాథరెడ్డి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కార్డులు ఉన్న రైతులకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా, పంట నష్టపరిహారం, వారు పండిం చిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

## వరిలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి



రైతులతో కలిసి వరిపంటను పరిశీలిస్తున్న కడప మండల వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్ రెడ్డి

కడప అగ్రికల్చర్ : వరిపంటను సాగు చేసే రైతులు ఖచ్చితంగా కాలిబాటలను ఏర్పాటు చేసుకోవాలని కడప మండల వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్ రెడ్డి సూచించారు. శనివారం కడప మండల పరి ధిలోని పాతకడప, నానపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరిపంటను మండల విస్తరణాధికా రులు పావని, మెహరాన్‌లతో కలిసి ఆయన పరిశీ లించి రైతులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాలిబాటలు ఏర్పాటు చేసే రైతులు తూర్పు, పడమర దిశగా ప్రతి రెండు మీటర్లకు ఒక కాలిబా టను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలిబాటలు ఏర్పాటు చేయడం వల్ల గాలి, వెలుతురు బాగా మొక్కకు అంది చీడపీడలు రాకుండా ఉంటాయ న్నారు. అలాగే పురుగు మందుల పిచికారి, ఎరువులు వేసుకునేందుకు సులభంగా ఉంటుంద న్నారు. వరి నాటే రైతులు నారుమడి నుంచే కొనలు తుంచి నాటుకోవాలన్నారు.

**కౌలు కార్డులు పొందాలి..**

కౌలుకు పంటలను సాగు చేసుకునే కౌలు దారులు గ్రామ రెవిన్యూ అధికారులను సంప్రదించి కార్డు లను పొందాలని సూచించారు. ఈ సాగు దారులు హక్కు పత్రాలను 11 నెలల కాల పరిమితి కలిగి ఉంటారని పంట మీద మాత్రమే కౌలుదారుడికి హక్కు ఉంటుందన్నారు. భూమి మీద ఎటువంటి హక్కు ఉండదన్నారు. భూ యజమాని అనుమతి తోనే కౌలు కార్డులు మంజూరు చేయబడుతుందని ఏవో సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

### కేసీ నీటి విడుదలకు చర్యలు తీసుకోండి

మైదుకూరు : కేసీ కాలువకు నీటిని విడుదల చేసేం దుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ అనుబంధ ఏపీ రైతు సంఘం నాయకులు శనివారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు వారు మైదుకూరు కేసీ కాలువ సబ్ డివిజనల్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరద జలాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే నీటి మట్టం 865 అడుగులు పైబడి రావడం జరిగిందని అధి కారులు నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం మైదుకూరు డివిజన్‌లోని కేసీ కెనాల్ బెల్టుకు మాత్రమే నీళ్లు రాకపోవడ వలన పంటలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలి పారు. ఈ సంవత్సరమైనా సకాలంలో నీళ్ల వదిలి రైతులు వరి పంట పండించుకునే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి విడుదల విషయంలో స్పష్టమైన ప్రకటన చేసి రైతులు నారుమల్లు పోసుకునే విధంగా అధికా రులు స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పెద్ద పుల్లయ్య, గోశెట్టి రామ్మూర్తి, రైతు సంఘం నాయకులు కొమ్మినేని చెన్నయ్య, చంద్ర ఓబుళరెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, కంచం నారాయణ, బురుగోళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలం నుంచి కేసీకి, తెలుగుగంగకు నీరివ్వాలి

కడప కార్పొరేషన్ : శ్రీశైలం జలాశయం నుంచి కేసీ కెనాల్, తెలుగుగంగ జలాశయాలకు నీటిని విడుదల చేయాలని వైఎస్సార్‌సీపీ నేత, ఆర్డీసీ మాజీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. శనివారం వారు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 864 అడుగుల నీటి మట్టం ఉందని, శ్రీశైలం నుంచి కేసీ కెనాల్‌తోపాటు తెలుగుగంగలో అంతర్భాగమైన సబ్సిడరీ రిజర్వా యర్–1,2లతోపాటు బ్రహ్మంసాగర్ జలాశయా లకు నీరు ఇచ్చేందుకు వీలుగా పూర్తి స్థాయి డెడ్ స్టోరేజీలో ఉన్న వెలుగోడు జలాశయాన్ని నింపాలని కోరారు. శ్రీశైలం జలాశయంలో 841 అడుగులకు నీరు చేరాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కేసీ కెనాల్‌తోపాటు వెలుగోడు జలాశయానికి నీరు ఇచ్చే వెసులుబాటు ఉందన్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు దాదాపు 57వేల క్యూసెక్కుల నీరు వదులుతున్న నేపథ్యంలో కరువుకు కాణాచి అయిన రాయలసీమకు చెందిన కేసీ కెనాల్, తెలుగు గంగ జలాశయాలకు నీరు ఇచ్చే వెలుగోడు రిజర్వా యర్‌కు నీరు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పై ప్రాం తంలో వాన వచ్చినా, వరద వచ్చినా నీరంతా శ్రీశై లంలోకి చేరుతాయని, తద్వారా జలాశయం పూర్తి స్థాయిలో నిండటం ఖాయమన్నారు. ఈ నేపథ్యంలో వెలుగోడు జలాశయంను వెంటనే నింపేందుకు ప్రభుత్వంతో, ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి కేసీ కెనాల్, తెలుగుగంగ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

### సమాజ నిర్మాణంలో శాస్త్రవేత్తల పాత్ర ప్రశంసనీయం

కడప కల్చరల్ : సమాజ నిర్మాణంలో శాస్త్రవేత్తల పాత్ర ప్రశంసనీయమై నదని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు పి.వెంకటేశ్వర్లు అన్నారు. శాస్త్రవేత్త జాన్ డాల్టన్ వర్ధంతి సందర్భంగా శనివారం కడప నగరం గుడ్ మ్యానర్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాస్త్రవేత్తల కృషి గొప్పదని, సమాజ పురోభివృద్ధికి మానవాళి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారాలు చూపారన్నారు. అలాంటి వారిలో డాల్టన్ ఒకరని, పదార్థ నిక్షిప్త సూత్రాన్ని ఆయన ప్రతిపాదించారని తెలి పారు. జేవీవీ నాయకులు ఎస్.సునీత, వై.అరుణ, పి.కుమారస్వామిరెడ్డిలు మాట్లాడుతూ ద్రవ్యం పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశో ధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి డాల్టన్ పునాదులు వేశార న్నారు. అణుశక్తి వినియోగానికి ఆయన సిద్ధాంతమే బాటలు పరిచిందని తెలిపారు. వాతావరణ శాస్త్రం, వర్ణ అంధత్వంపైనే కాకుండా చంద్రుని గురించి పరిశోధనలు చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అబ్దుల్ షకూర్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

కడప ఎడ్యుకేషన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ మునేష్ మీనా అన్నారు. శని వారం ఏక్ పేడ్ మా కే నామ్, ప్లాంట్ ఫర్ మదర్, ఎకో క్లబ్ ఫర్ మిషన్‌లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవర ణంలో మొక్కలను నాటారు. అనంతరం మొక్కలను నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రిన్సిపాల్ మీనా విద్యార్థులకు వివరించారు. జీవ వైవి ధ్యంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.

## మొక్కలను పెంచడం సామాజిక బాధ్యత



మొక్కలు నాటుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కమలాపురం : మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జడ్పీ బాయ్స్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం అర్షియాబేగం తెలిపా రు. ప్రభుత్వం నిర్దేశించిన శిక్షా సప్తాహ్‌లో భాగంగా శనివారం ఆమె పాఠశాల ఆవరణలో తల్లిదండ్రు లతో 50 మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూతాపం తగ్గాలన్నా, జీవుల మనుగడ కనుమరుగు కాకుండా ఉండాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం అలవా టుగా చేసు కోవాలన్నారు. మొక్కలు నాటడం వల న వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు.

తద్వారా పంటలు బాగా పండించవచ్చ న్నారు. మొక్కలు అందించిన ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులకు, గుంతలు తీయించిన దాత ఖాదర్ బాషాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో ఏకలవ్య ఫౌండేషన్ జిల్ల జాయింట్ ట్రస్టీ కాలువ చలపతి, విద్యా వాహిని కోఆర్డినేటర్స్ సుదర్శన్, వీరనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించిన మానవత స్వచ్ఛంద సంస్థ



ఆవుకు వైద్యం చేస్తున్న వైద్యులు

వేంపల్లె : స్థానిక పురవీధుల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న గోవులను వేంపల్లెకు చెందిన గో సం రక్షణ సేవా సమితి, మానవత స్వచ్ఛంద సేవా సం స్థ సంయుక్త ఆధ్వర్యంలో వైద్యం చేసి రక్షించారు. శనివారం పశువైద్యాధికారి డాక్టర్ సాధిక్‌బాషా, రిటైర్డ్ వెటర్నరీ ఆఫీసర్ రాజారామ్‌లతో తగిన వైద్యం అందించారని ఆ సంస్థల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఆవు గర్భసంచి సమస్యతో అనారోగ్యపాలై చాలా బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఓ మహిళా రైతు డాక్టర్‌కు సమాచారం ఇవ్వడంతో వైద్యం చేసి ఆ గోవును రక్షించినట్లు ఆయన తెలి పారు. మానవత శాశ్విత చైర్మన్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సంచరిస్తున్న గోవులను తమ యజమానులు సంరక్షించుకోవాలని తెలి పారు. అలాగే ఎక్కడైనా అనారోగ్యంతో బాధప డుతున్న ఆవులను చూస్తే వెంటనే గో రక్షణ సేవా సమితి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో గో సంరక్షణ సమితి సభ్యులు, గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణతేజ తది తరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ రాముడు

కమలాపురం : పట్టణ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. నగర కమిషనర్ రాముడు క్షేత్రస్థాయిలో పర్యటించి రో డ్లపై చెత్తా చెదారం ఊడ్పించడం, అలాగే డ్రైనే జీలో నిల్వ ఉన్న పూడికను తొలగించి బ్లీచింగ్ పౌడ ర్ చల్లించారు. అలాగే కొత్తపల్లిలోని ఓవర్ హెడ్ ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాముడు మాట్లాడుతూ దుకాణాదారు లు, ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి దుకాణాదారుడు డస్ట్‌బిన్‌లను పెట్టుకుని చెత్తను అందులో వేస్తే పారిశుద్ధ్య కార్మికులు వచ్చి వాటిని తీసుకెళ్తారన్నారు. రోడ్లు, కాలువలు పరిశుభ్రత పా టించడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నా రు. అలాగే ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడా నికే ట్యాంకులు శుభ్రం చేస్తున్నామన్నారు. కా ర్యక్ర మంలో మేస్త్రీ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రేషన్ డీలర్ల రాజీనామా

కాశినాయన : టీడీపీ నాయకుల ఒత్తిడికి రెవెన్యూ అధికారులు తలొగ్గి ఐదుగురు రేషన్‌షాపు డీలర్లతో రాజీనామా చేయించారనే వి మర్శలు వెల్లువెత్తు న్నాయి. మండలంలోని బా లాయపల్లె, గొంటువా రిపల్లె, గంగనపల్లె, ఓ బుళాపురం, ఉప్పలూరు గ్రామాల్లోని రేషన్‌షాపులు డ్వాక్రా మహిళా సం ఘాలు ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా రెవెన్యూ అధికా రులు వారిచేత రాజీనామాలు చేయించారనే ప్రచారం జరుగుతోంది.